www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 6 డిసెంబర్ 2022
5
చిత్తూరు



పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు..
8న జాతీయ స్థాయి సదస్సు: ఆర్‌పిఐ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఈనెల ఎనిమిదో తేదీన పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్‌పిఐ సౌత్ ఇండియా అధ్యక్షులు పి.అంజయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. సివిల్ సర్వీసు పోటీ పరీక్షల్లో పేద విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దడానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. తిరుపతి సాంఘిక సంక్షేమ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులను చైతన్యవంతులను చేయడానికి ప్రముఖ విద్యావేత్త డాక్టర్ డి.చక్రపాణి, ఐఎఎస్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు. అతిథులుగా చెన్నయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, సిఐటియు రాష్ట్ర నాయకులు కందారపు మురళి పాల్గొంటారని, గురువారం ఉదయం 10 గంటలకు బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఈ సదస్సు ఉంటుందని తెలిపారు.

పుంగనూరులో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

30 యాక్ట్ పేరుతో పోలీసుల ఓవరాక్షన్ :సిపిఎం



ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్/ పుంగనూరు

పుంగనూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలపై మాట్లాడే వారిపై పోలీసులు 30 యాక్ట్ పేరుతో ఉక్కు పాదం మోపడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడా గంగరాజు మండిపడ్డారు. చిత్తూరు పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా సమస్యలపై ప్రతి పౌరునికి మాట్లాడే హక్కు ఉందన్నారు. రాజ్యాంగానికి అతీతంగా పుంగనూరు నియోజకవర్గం ఉందా? అని ప్రశ్నించారు. రాజ్యాంగానికి లోబడే అక్కడ కూడా వ్యవహరించాలన్నారు. పోలీసులు అత్యుత్సాహం చూపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఈ పద్ధతిని వెంటనే మానుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో అనేక రకాల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, ప్రధానంగా రైతులు, పాల రైతులు గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఇలాంటి సందర్భంలో వారి సమస్యలను ప్రస్తావించే వారి గొంతు నొక్కడం ఏంటని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీలకు ఓ రకంగా, అధికారంలోకి వచ్చిన పార్టీలకు ఒక రకంగా పోలీసులు వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రామచంద్ర యాదవ్ ఇంటిపై భౌతిక దాడులకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న మంత్రి : టిడిపి

మంత్రి పెద్దిరెడ్డి పుంగనూరులో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని తెలుగుదేశం నేతలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి పోలీసుల సమక్షంలోనే పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ ఇంటిలోకి 200 మంది వై కా పా గూండాలు దూరి కార్లను , ఇంటిలోని ఫర్నిచర్‌ను, వస్తువులను ధ్వంసం చేసి, వీరంగం చేసి భయానక వాతావరణం సష్టించి కుటుంబ సభ్యులను , ప్రజలను భయభ్రాంతులను చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి మెప్పు పొందటానికి పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రశాంత పుంగనూరులో అరాచకాలా..?

ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న పుంగనూరులో అరాచకాలు దాడులు అలజడులు సష్టించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం రాత్రి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర గణం రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేసి కోట్ల రూపాయల ఆస్తి నష్టం చేయడంపై సోమవారం బీసీ సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు సందర్శించి తీవ్రంగా ఖండించారు. పుంగనూరు ఎప్పుడు ప్రశాంతతకు మారుపేరని ఇలాంటి చోట దౌర్జన్య కాండ చేపడితే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దురదష్టకరమన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి నాగరాజు, జనార్ధన్, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ,జనసేన జిల్లా నాయకులు పసుపులేటి హరిప్రసాద్ ఈ ఘటనను ఖండించారు.

అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలి

సీనియర్లకు ఉద్యోగోన్నతి కల్పించాలి - డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ధర్నా



డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులక నుగుణంగా ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్లతో బోధన చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసిన ప్రభుత్వం సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకుండా అర్ధాంతరంగా బదిలీలు చేపట్టడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి జివి రమణ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటేషన్‌ల పేరుతో ఉపాధ్యాయులను సుదీర ప్రాంతాలకు బదిలీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న తీరు నిరసిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, జీవి రమణ, జిల్లా గౌరవాధ్యక్షులు సోమ శేఖర్ నాయుడు, జిల్లా కార్యదర్శులు రెడ్డెప్ప నాయుడు, సరిత, ఎస్ పి బాషా, బిర్లా నాయుడు, మండల శాఖ నాయకులు ఏకాంబరం, చిట్టిబాబు, రేవతాపతి పిళ్ళై, పార్ధ సారథి, సురేష్, నాగరాజ,మునికృష్ణయ్యా , జబరాజ్, రాజేంద్ర, యుగంధర్, అన్ని మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతి గృహ సమస్యలు పట్టించుకోండి

కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వసతి గృహాల విద్యార్థులు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: సంక్షేమ వసతి గృహాల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట టిఎన్ఎస్ఎఫ్ నేతృత్వంలో వసతి గృహాల్లోని విద్యార్థులు ధర్నా నిర్వహించారు. 'సంక్షేమ హాస్టల్ పోరుబాట' పేరుతో పది రోజుల పాటు విద్యార్థి సంఘం నేతలు నిర్వహించిన కార్యక్రమంలో హాస్టళ్లలో తాగునీరు, గదులలో ఫ్యాన్లు, దోమతెరలు, అన్నం తినే కంచాలు వంటి కనీస వసతులు కూడా లేక దీనస్థితిలో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా సంక్షేమ హాస్టళ్లను గాలికి వదిలేసిందని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు త్యాగరాజు, ప్రభుతేజా తెలిపారు. నిత్యవసర ధరలు నింగినంటిన పరిస్థితుల్లో 2018 నాటి మెనూనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు జమీర్, లోకేష్, నాగరాజు, జగన్, శాంప్రసాద్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

'స్పందన' సమస్యలు వెంటనే పరిష్కరించండి

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డి.ఆర్.ఓ ఎన్.రాజశేఖర్ లతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 213 అర్జీలు వచ్చాయి.

'స్పందన' వినతులపై క్షేత్ర పరిశీలన చేయండి : కమిషనర్


చిత్తూరుఅర్బన్ : స్పందన కార్యక్రమంలో అందే వినతులు, ఫిర్యాదులపై సంబంధిత విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని నగర కమిషనర్ డా. జె అరుణ ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాల యంలో 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తాగునీటి బోరు మంజూరు చేయాలని తిమ్మసముద్రం వాసులు వినతి పత్రం అందించారు. ఆస్తి పన్ను, టిడ్కో గహాలు, నీటి కనెక్షన్ తదితరాలపై వినతులు అందాయి. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ పాల్గొన్నారు.

స్మశాన దారి ఆక్రమించారని ధర్నా



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మూడు దశాబ్దాలుగా ఉన్న స్మశాన దారిని కొందరు ఆక్రమించుకొని ఇబ్బందులు పెడుతున్నారంటూ పెనుమూరు మండలం గంగులపల్లి దళిత వాడ వాసులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బ్రహ్మ గ్రామానికి ఉన్న స్మశాన వాటిక పది అడుగుల దారిని అదే గ్రామానికి చెందిన మాజీ ఏఎస్ఐ, మరి కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక తాసిల్దార్ దష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన తాగునీటి బావిని కూడా ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి



ప్రజాశక్తి-కార్వేటినగరం: విద్యార్థులను వారి ఆసక్తికి అనుగుణంగా కళలపై తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపల్ శ్రీరాం పురుషోత్తం అన్నారు. సోమవారం డైట్ ఆడిటోరియంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వివిధ రకాల కళారూపాలకు నిలయమని, నైపుణ్యం గల కళాకారులకు కొదవ లేదన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన గాత్ర సంగీతం, నత్యం, చిత్రలేఖనం, బొమ్మల తయారీ, వాద్య సంగీతం వంటి పలు అంశాలలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చెంగల్‌రాజు, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ప్రభాకర్, వరలక్ష్మి, డైట్ ఆదర్శ పాఠశాల హెచ్ఎం గాజుల నాగేశ్వరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, కళాకారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో భద్రతా చర్యలు తప్పనిసరి : జేసీ



ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

'నాడు- నేడు' పనులు నిర్వహిస్తున్న పాఠశాలలో లేదా అంగన్వాడి కేంద్రాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని, మొదటి, మూడవ విడత పనులను గుర్తించే ప్రక్రియను చేపట్టి అంచనాలను రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. చిత్తూరు జిల్లాలో జరుగుతున్న రెండవ విడత నాడు- నేడు పనులకు సంబంధించి నిర్మాణాలు చేపట్టాల్సిన చర్యలు గురించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నాడు నేడు పనుల నిర్వహణకు ప్రత్యేకంగా రికార్డులను నిర్వహించాలని అన్నారు. పనులకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు ఐదువేల రూపాయలు నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు రూపంలో చెల్లించకూడదని, భౌతికంగా జరుగుతున్న పనులను ఫోటో తీసి ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని, సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో చేయించాలని ఆదేశించారు. మరో 261 స్కూళ్లకు సంబంధించి లక్ష రూపాయల పైన ఉన్న నిధులు 7.5 కోట్లు ఉన్నాయని, వాటికి సంబంధించిన బిల్లులు పనులు చేయాలని అన్నారు. మొదటి, మూడో విడతకు సంబంధించి మరో 1,651 పాఠశాలలకు నిర్వహణ నిధులు మంజూరు కానున్నాయని, ఇందుకోసం అంచనాలను రూపొందించాలని, ఇప్పటివరకు 700 పాఠశాలలకు మాత్రమే రూపొందించారని, మిగతా పనులు వేగంగా రూపొందించాలని అన్నారు. అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు జరుగుతున్న పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ఎపిసి వెంకటరమణారెడ్డి, డిఇఓ విజయేంద్రరావు పాల్గొన్నారు.

గహ నిర్మాణాలు వేగవంతం చేయండి : జేసీ

గృహ నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, క్షేత్రస్థాయి నుంచి అధికారుల వరకు అందరూ కలిసి పనిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ జిల్లా కేంద్రం నుంచి వీడియో కాన్ఫరెన్సు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపీడీవోలు, గహ నిర్మాణ సిబ్బందితో నిర్వహించారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పనుల నిర్వహణలో వెనకబడిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లను క్షేత్రస్థాయి నుంచి ఉన్న పరిస్థితులను ప్రశ్నించారు. సిమెంటు ఇండెంట్ సకాలంలో పెట్టి తీసుకోవాలని ఆ విధంగా నిర్మాణ పనులకు సిమెంట్ కొరత లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గహ నిర్మాణ శాఖ జిల్లా మేనేజర్ పద్మనాభం పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం దారుణం



ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: కాంట్రాక్ట్ ఉద్యోగులను సుమారు రెండు లక్షల 40 వేల మందిని తొలగించడం దారుణమని.. రహస్య జీవోలు ఇవ్వడం ఏంటని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని క్షీరసముద్రం గ్రామంలో టీడీపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గంధమనేని రాజశేఖర్‌నాయుడి ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇసుక, కల్తీ మద్యం, పెట్రోల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరల పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్‌నాయుడు, ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు హేమాద్రి యాదవ్, గుండయ్య, బాలాజీ నాయుడు, బ్రహ్మయ్యనాయుడు, గురునాథం, మహబూబ్‌బాషా, మాధవ నాయుడు, వెంకటాచలం, భూపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు రాజధానులకు మద్దతుగా రౌండ్‌టేబుల్ సమావేశం



ప్రజాశక్తి-నగరి: మూడు రాజధానులకు మద్దతుగా మంత్రి ఆర్కే రోజా సోదరులు రాంప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని సరస్వతి విద్యాసంస్థలో నిర్వహించారు. నగరి నియోజకవర్గంలోని మేధావులు, వివిధ రంగాలకు చెందిన డాక్టర్లు, న్యాయవాదులు, విద్యాసంస్థల యజమానులు, ప్రిన్సిపాళ్లు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని మూడు రాజధానులతో రాష్ట్రానికి కలిగే ఉపయోగాలపై చర్చించారు.

బీసీ మహాసభ విజయవంతం చేయాలి

పెద్దపంజాణి: విజయవాడలో ఈనెల 7వ తేదీన వైకాపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలని వైకాపా మండల కన్వీనర్ జి.బాగారెడ్డి కోరారు. కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

సోమల: ఈనెల 7న విజయవాడలో జరుగనున్న జయహో బీసీ మహాసభను విజయవంతం చేయాలని వైసీపీ మండలాధ్యక్షుడు గంగాధరం రాయల్ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో చర్చించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరావు, మోహన్, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



క్షీరసాగరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు

ప్రజాశక్తి-పూతలపట్టు: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని.. పథకాలు అందని వారుంటే వెంటనే సచివాలయాల్లో సంప్రదించాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు సూచించారు. సోమవారం మండలంలోని పోలవరం సచివాలయం పరిధిలోని క్షీరసాగరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి అందాయా.. లేదా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు సూచించి అప్పటికప్పుడే పరిష్కార మార్గం చూపారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ వాల్‌తోట శ్రీకాంత్ రెడ్డి, ఆకనంబట్టు సర్పంచ్ ఎమ్మెస్ మణి, నాయకులు, సచివాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: కమ్మనపల్లి పంచాయతీ సచివాలయం పరిధిలోని జాలారిపల్లి, కమ్మనపల్లి, ఇల్లూరు గ్రామాలలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. 354 గడపలకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వెంకటేష్ గౌడ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, తహసీల్దారు కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి మహేష్, సర్పంచ్ రాజన్న, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీని ఆదరించాలి



ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీని ఆదరించాలని ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన రాజ్యమేలుతోందని.. నాడు ఎంతో కష్టపడి నిర్మించిన వ్యవస్థలను నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వంసం చేస్తున్నారన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు టీడీపీ పట్టణ అధ్యక్షులు ఆర్బీసీ కుట్టీ, కౌన్సిలర్లు సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, నాయకులు సుధాకర్, లోకేష్, శ్రీనివాసులు, అస్లాం, రామ్మూర్తి, హరి, నదీం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: మండలంలోని చిల్లమాకులపల్లి గ్రామంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొన్న దామోదర్, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి బాలాజీనాయుడు, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు గుండయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు బాబు, నాయుడు, పార్లమెంటరీ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి కే యం రవి, మండల ఉపాధ్యక్షులు కామసాని నిరంజన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు హేమాద్రి యాదవ్, కుప్పయ్య, రామిరెడ్డి, భూపతి రెడ్డి సోమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామకుప్పం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బీసీలపై కక్షపూ రితంగా వ్యవహరి స్తోందని మండల తెలుగుదేశం పార్టీ బీసీ ముఖ్య నేతలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, రాష్ట్ర నేత మునస్వామి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, నరసింహులు, బీసీ నేతలు నాగభూషణం, వేలు, సుబ్రీ, రవి, బాలు, మంజు, విశ్వనాథ్, వెంకటాచలం, చంద్ర, గిరిదాస్, మురళీ, వెంకటరమణ, అమర్, హుస్సేన్ పాల్గొన్నారు.

బీసీలకు తీవ్ర అన్యాయం



ప్రజాశక్తి-కార్వేటినగరం : బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని సోమవారం టీడీపీ నాయకులు తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మేళం రవి యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ అమర్నాథ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, తిరుమలనాద్, రాధాకష్ణ యాదవ్, రవికుమార్, రమేష్, సందని, సోమశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: బీసీలకు అన్యాయం జరుగుతోందని యాదమరి తహసీల్దారు కార్యాలయం ఎదుట టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దారు చిట్టిబాబుకు వినతిపత్రం అందించారు. మండల పార్టీ అధ్యక్షులు మురార్జీయాదవ్, ప్రధాన కార్యదర్శి రబ్బి, పార్లమెంట్ అధికార ప్రతినిధి అమర్నాథ్ నాయుడు, మాజీ సర్పంచ్ బాలాజీ, శరవణ కుమార్, ధరణి ప్రకాష్, గోపి గౌడ్, గుణశేఖర్, వెంకటేష్, విక్రమ్, సుబ్రహ్మణ్యం, మహేష్ యాదవ్, మహబూబ్‌బాషా, మురుగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో అధిక లాభాలు



ప్రజాశక్తి-కార్వేటినగరం: పెరటి కోళ్ల పెంపకంతో అధిక లాభాలు సాధించవచ్చని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్‌హెచ్‌జీ సంఘాలకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందాలనే దష్టితో ప్రభుత్వం మహిళలకు పెరటికోళ్లను పంపిణీ చేస్తున్నారన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఏపీఎం విజయకుమార్ మాట్లాడుతూ ఓ యూనిట్‌కు 11 కోళ్ల చొప్పున వంద యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. యూనిట్‌కు రూ.3 వేలు చెల్లించిన గ్రూపులకు కోళ్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళా సంఘాలకు ఎంపీపీ చేతుల మీదుగా పెరటి కోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఈవీ చందురాజు, ఎంపీడీవో మోహనమురళీ, మహేష్, మురళీ, వెలుగు సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తప్పనిసరి




ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తప్పనిసరని.. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై నిరంతరం ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ ఎంహెచ్‌వో సావిత్రి అన్నారు. మండలంలోని గొనితమ్మపల్లి కడపనత్తం గ్రామ పంచాయతీలో మంగళవారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని.. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలోని పిల్లలకు అవగాహన కల్పించారు. దోమలు ఉత్పత్తి మన ఆరోగ్యానికి హానికరం చేస్తాయని.. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండటే ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సెల్వి, టీచర్లు, వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి మోనిక, ఎఎన్‌ఎం సుశీల, ఆశా కార్యకర్తలు ప్రేమావతి, కీర్తి పాల్గొన్నారు.

బడిబయట పిల్లలు బడిలోనే ఉండాలి



ప్రజాశక్తి-పలమనేరు: బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలని ఎన్‌ఆర్‌ఎస్‌టీసీ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర పరిశీలకులు గీతా తెలిపారు. సోమవారం పలమనేరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎన్‌ఆర్‌ఎస్‌టీసీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామార్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో లీలారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, అనిల్ కుమార్, హరిబాబు, రెడ్డెమ్మ, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కక్ష్య సాధింపు ధోరణితో బీసీ నేతలపై పెట్టించిన అక్రమ కేసులను ఉపసంహరించు కోవాలని మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతియాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలతో కలిసి సోమవారం తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరమైన సలహాదారులు, వైస్ ఛాన్సలర్లు, నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్యే సీట్లు, మంత్రి పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెప్పారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను వారి పురోభివద్ధి కోసం ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం సమంజసంగా లేదన్నారు. బీసీ కులాలు రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్నా వైసీపీ ప్రభుత్వంతో బీసీలకు ఉపయోగపడింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో స్వామిదాస్, దేవసుందరం, లోకనాథం యాదవ్, యాగమరెడ్డి, ఉమేష్ రెడ్డి, గిరిబాబురెడ్డి, కష్ణన్, సగికుమార్, గోపి పాల్గొన్నారు.

బీసీ ఉపప్రణాళిక నిధులు వారికే కేటాయించాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బీసీ సబ్‌ప్లాన్ నిధులను వారికే కేటాయించాలని బీసీ సాధికార సమితి అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్ అన్నారు. సోమవారం బీసీలపై జరుగుతున్న అన్యాయాలను ఆపాలని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు బెన్‌రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్ మాట్లాడుతూ చేతివత్తులు చేసుకునే వారికి కులాలను కేటాయించారని.. వారిని వెనుకబడిన కులాలుగా ప్రభుత్వం గుర్తించి బీసీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీలను అణగదొక్కేందుకు బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి నిధులు ఖర్చు చేస్తున్నారని.. స్థానిక సంస్థ ఎన్నికల్లో రద్దు చేసిన 10 శాతం రిజర్వేషన్ పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో మండల బీసీ అధ్యక్షులు జానకిరామ్, బీసీ నాయకులు జనార్దన్ గౌడ్, మోహన్‌గౌడు, గిరిబాబు, హరిప్రసాద్‌శెట్టి, రమేషు, శివ, రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని రైతుల రెవెన్యూ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దారు బాబు సూచించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని.. గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ సచివాలయంలో స్పందన కార్యక్రమంలో వచ్చిన రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కారం చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. అనంతరం భూ సర్వేపై వివరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ కిరణ్‌కుమార్, వీఆర్వోలు శ్రీనివాసులు, తంగరాజ్, రమేష్, శంకర్, సాధు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

నేడు మామిడి రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-పులిచెర్ల: పులిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మామిడి రైతులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు హార్టికల్చర్ అధికారిణి సంతోషికుమారి తెలిపారు. పూత దశలో మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధిక దిగుబడికి పాటించాల్సిన మెలకువలపై శాత్రవేత్తలు సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. రైతులు తప్పక హాజరు కావాలని, శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అగ్రికల్చర్ అసిస్టెంట్ తొలగింపు

ప్రజాశక్తి-గంగవరం: గంగవరం-2 సచివాలయం పరిధిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.జె.కావ్యశ్రీ రెండేళ్లుగా విధులకు హాజరు కాకపోవడంతో జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శాశ్వతంగా విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు.ఎలాంటి సమా చారం లేకపోవడంతో విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు.

లక్ష దీపోత్సవానికి పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: హైస్కూల్ క్రీడా మైదానంలో మంగళవారం సాయంత్రం నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవం కార్యక్రమానికి గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని కార్వేటినగరం సీఐ చంద్రశేఖర్ తెలిపారు. సాయంత్రం లక్ష దీపోత్సవం ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆయనతో ఎస్సై గోపి, సిబ్బంది ఉన్నారు.

సత్యవేడు ఎంపీడీవోగా బాలగణేషన్

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ అభివద్ధి అధికారిగా సోమవారం బాలగణేషన్ బాధ్యతలు స్వీకరించారు. గుడిపాల మండలం ఎంపీడీవోగా పనిచేసిన బాలగణేషన్ గత కొంతకాలంగా సెలవుల్లో ఉన్నారు. సత్యవేడు ఎంపీడీవోగా నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్‌రెడ్డి, వైసీపీ జాయింట్ సెక్రెటరీ బాలాజీ రెడ్డి, దాసుకుప్పం ఎంపీటీసీ బాలయ్య, నాయకులు మునికష్ణయ్యళఉ ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిశారు.

అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం శ్రీనివాస ఆడిటోరియం లో డిపార్ట్మెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్, మానవ హక్కులు, సామాజిక అభివృద్ధి విభాగం రిడో, సార్స్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ వి ఓ కాలేజ్ ప్రిన్సిపల్ జి పద్మనాభం, పాపులేషన్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ టి చంద్రశేఖరయ్య, టీటీడీ చైర్మన్ ప్రొఫెసర్ డి సాయి సుజాత వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశ నిర్మాణం తో పాటు తోటి వారికి సేవ చేయాలనే సంకల్పంతో సేవ చేయడం భగవంతుడి అనుగ్రహమని, ముఖ్యంగా యువత చదువు తోపాటు ఇప్పటి నుంచే సేవా గుణం అలవర్చుకోవాలని తెలిపారు. అనంతపురం ఏఎస్ఐ హనుమంతప్ప, సంస్థ సెక్రటరీ బల ఈశ్వరయ్య, సార్స్ సంస్థ ఎం. రవిబాబు, డి. కోదండరామిరెడ్డి, దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

7న యూజీ ఇంటిగ్రేటెడ్, ఒకేషనల్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో బుధవారం రోజు స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య సువర్ణ లతా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి నాక్ ఎ గ్రేడ్, అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో సర్వ పథకం సాధించిన ఖ్యాతి గడించిన విషయం మనందరికి తెలిసిన విషయమే. విద్యార్థులకు, మహిళలకు సాంకేతికాభివృద్ధి కోసం అధునాతన పరికరాలు కలిగిన ప్రయోగశాలలు, సరికొత్త ఆవిష్కరణలు పొందడానికి క్రియాశీలక కేంద్రాలను కలిగి వుంది. విద్యార్థినులు ఆన్ క్యాంపస్ డ్రైవ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా పొందుతున్నారు. విద్యార్థినుల భద్రత కోసం మహిళా రక్షణ కేంద్రం, మహిళలకు విద్యార్థినులకు హస్త కళలు వృత్తుల శిక్షణ కోసం శిక్షణా కేంద్రం కలదని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ, బి.ఒకేషనల్ :న్యూట్రిషన్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్, ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ అప్పారెల్ డిజైన్ , బి.ఏ/ ఎం.ఏ పబ్లిక్ పాలసీ అండ్ ఓపెన్‌పాలిటిక్స్, మాస్టర్స్ ఇన్ ఫైన్ ఆర్ట్స్ కోర్సులతో పాటు క్రొత్తగా ప్రవేశపెట్టిన బాచిలర్స్ కోర్స్ ఇన్ సోషల్ వర్క్ కోర్సులకు ఈ నెల 07-12-2022 న స్పాట్ అడ్మిషన్స్ జరుపబడునని మరియు అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య సువర్ణ లతా దేవి తెలియజేశారు. వివరాల కొరకు www.spmvv.ac.in వెబ్‌సైట్‌ని సందర్శించగలరు అన్నారు.

రామచంద్రయ్యయాదవ్ ఇంటిపై దాడి దారుణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): బీసీ నాయకులు రామచంద్రయ్య యాదవ్ ఇంటిపై దాడిని ఖండిస్తున్నామని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు అన్నా రామచంద్రయ్య అన్నారు. సోమవారం తిరుపతి నగరంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాలకులు అనుసరిస్తున్న తీరు ప్రజల ఆలోచన, అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని, బీసీ నాయకులను ముఖ్యంగా యాదవులను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగి రాజకీయంగా అణిచివేతకు గురి చేస్తున్నారన్నారు. మొన్న తెలంగాణలో బోంతు శ్రీదేవి యాదవ్ ని పరుష పదజాలంతో అవమానించారని, నేడు పుంగనూరులో రామచంద్రయ్య యాదవ్ ఇంటిపై పోలీసుల కనుసన్నల్లోనే రౌడీ మూఖలు అమానుషంగా దాడి చేసి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రామచంద్రయ్య యాదవ్ కు జరిగిన నష్టాన్ని గురించి దాడికి పాల్పడిన కిరాయి గూండాలపై కేసు నమోదుచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అఖిల భారతీయ యాదవ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ప్రజల మనోభావాలు కాపాడాలని.. ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని కోరారు.


భూస్వాముల నుంచి కాపాడాలని వినతి

ప్రజాశక్తి-వాకాడు: భూస్వాముల నుంచి తమను కాపాడాలని సోమవారం వాకాడు ఇన్‌ఛార్జి తహసీల్దారు సారంగపాణికి బుర్లవారి పాలెం గ్రామస్తులు వినతిపత్రం అందించారు. వాకాడు మండలం ఎర్రగాటిపల్లి పంచాయతీలోని బుర్లవారిపాలెం దళితవాడలో దళితులు 40 ఎకరాలు చెరువు నీటితో, బోర్లతో పొలాలను సాగు చేసుకుంటూ జీవనాధారం చేస్తున్నారు. కొందరు భూస్వాములు సుమారు 140 ఎకరాలు సాగు చేస్తూ వారి స్వార్థం కోసం ఎర్రగాటి పల్లి చెరువు నుంచి వచ్చే పంట కాలవలను పూడ్చివేసి ఆ భూమిని వారి సొంత భూములలో కలుపుకొన్నారని.. దళితుల భూములు వర్షాకాలంలో వేసిన పంట నీటిలో మునిగిపోయి నీరు వెళ్లకుండా పంట మునిగిపోయి నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణలు తొలగించి పంట కాలువను పునరుద్ధరించాలని కోరారు.

జూదశాలను మూయించాలి : సీపీఎం

ప్రజాశక్తి-సత్యవేడు: ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు ఎగుమధురై సమీపంలో నిర్వహిస్తున్న జూదశాలను తక్షణమే మూయించాలని సీపీఎం మండల కార్యదర్శి రమేష్ డిమాండు చేశారు. తమిళనాడు రాష్ట్ర డీజీపీ, తిరుపతి ఎస్పీ చొరవ చూపాలని కోరారు. సోమవారం ఆయన కూతవేటు దూరంలో జూదశాల ఉండటంతో పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నా తమిళనాడు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లో వందలాది వాహనాల్లో జూదం ఆడేందుకు ఎగుమధురై ప్రాంతానికి తలివెళుతున్నారని వాపోయారు. ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల పోలీసు అధికారులు తక్షణమే సమన్వయం తో సరిహద్దు ప్రాంతాల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని.. లేకుంటే ఆయా గ్రామస్థుల చే జూదశాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు .

తిరుపతిలో లఘు చిత్రం ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాజీ చిత్తూరు ఎంపీ నారమల్లి శివప్రసాద్ మనవడు, సినీ ప్రొడ్యూసర్ గుంతాటి వేణుగోపాల్ కుమారుడు కేతన్ శివప్రీతమ్ లఘు చిత్రాన్ని నిర్మించి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ యూట్యూబర్ అఖిల్ జాక్సన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ సోమవారం అగరాలలోని ఎన్ఎస్‌పీ ఘాట్ వద్ద ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు తిరుపతిలోని పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతుందని, రాబోయే రోజుల్లో టైటిల్ రివీల్ చేస్తామని దర్శక నిర్మాత శివ ప్రీతమ్ తెలియజేశారు. కార్యక్రమంలో శివప్రీతమ్ , హీరో అఖిల్ జాక్సన్ తోపాటు సన్ కార్తీక్, వెంకట్, ఉమా, చంద్రషేకర్, దిలీప్ పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

ప్రజాశక్తి-సోమల: కూలీలకు పనులు కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ఉపాధి పథకం లక్ష్యమని ఏపీడీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం పనుల గుర్తింపు, కూలీల ఎంపికపై ఇరికిపెంట సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, ఏపీవో దినకర్ బాబు, పంచాయతీ కార్యదర్శి మేనక, సూర్యనారాయణ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

టిడ్కో గృహ సముదాయానికి మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-గూడూరు రూరల్: నిర్మాణాలు పూర్తయి గహ ప్రవేశాలకు సిద్ధంగా గహా లను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకుండా జగనన్న కాలనీలకు ప్రాముఖ్యం ఇస్తు న్నారని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట టిడ్కో లబ్ధిదారుకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, పట్టణ కార్యదర్శి కాలేషా మాట్లాడుతూ గహాల లబ్ధిదారులకు గహాలు వెంటనే కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, సీపీఐ చిల్లకూరు శాఖ కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సోమల: సోమల మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగ రాజు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పం చులు, ఎంపీటీసీలు తప్పక హాజరు కావాలని కోరారు.

వాలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందని సర్పంచ్ జీవిత తెలిపారు. సోమవారం తిరుమలరాజుపురం గ్రామ సచివాలయంలో గ్రామ వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వాలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు.సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ హుండీ ఆదాయం.. రూ.లక్ష

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం బాలాజీ కాలనీలో వెలసి ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా ఆలయం హుండీ ఆధాయం రూ.లక్ష వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆర్.బాలాజీ తెలిపారు. ఆలయ అధ్యక్షుడు మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించామని.. హుండీ ద్వారా వచ్చిన ఆధాయంతో ఆలయా భివృద్ధి చేస్తామన్నారు. ఉపాధ్యక్షుడు ఆర్.రాజశేఖర్, ట్రెజరర్ చిరంజీవిరెడ్డి, జగన్నాథం, ఘటికాచలం, నాగమణి, లక్ష్మీపతి, అంబరీష, పెరియస్వామి, శిరీష, యూనీస్ పలువురు పాల్గొన్నారు.

రేపుకలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-యాదమరి: ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 7వ తేదీన ధర్నా చేపడుతున్నట్లు మండల ఎస్టీయూ సంఘం అధ్యక్షులు గుణశేఖర్ తెలిపారు. ధర్నాకు ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. యాద మరిలో కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ వాసు, సంఘ నాయకులు ఓబుల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మణిరెడ్డి, రంగనాధం, ఉదయ్ కుమార్, చిన్నదొరై పాల్గొన్నారు.

రేపు గ్రామ ప్రణాళికల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఈనెల 7న పంచాయతీల ప్రణాళికల తయారీపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజేంద్ర సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-సోమల: మామిడి రైతులు అధిక దిగుబడులు సాధించడానికి శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం సదుం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు గదిలో మామిడి రైతులకు శిక్షణ అందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీ, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సత్యవేడులో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి -సత్యవేడు: నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి హేమలత ఆధ్వర్యంలో సోమవారం విస్తత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి భారీ స్థాయిలో కార్యకర్తలు హాజరుయ్యారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రులు అమరనాథ్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గాలి భానుప్రకాష్, బొజ్జల సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీ పనబాక లక్ష్మి, నరసింహయాదవ్, రవిచంద్ర, సత్యవేడు నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

గుండెపోటుతో డీలర్ మృతి

ప్రజాశక్తి-కార్వేటినగరం: గుండెపోటుతో గోపిశెట్టిపల్లి డీలర్ జయపాల్(58) సోమవారం వేకువజామున మృతిచెందాడు. ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంపీపీ లతాబాలాజీ, మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఉప ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి సుబ్రమణ్యం, వీఆర్వో సురేష్‌బాబురెడ్డి తదితరులు మతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

పుత్తూరు టౌన్: గేట్ పుత్తూరులో నివాసం ఉంటున్న నరేంద్రకు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి తగలబెట్టారు. ఇంటి ఆవరణలో ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసిన ద్విచక్రవాహనాన్ని పెట్రోల్ పోసి కాల్చి వేసినట్లు గుర్తించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-నగరి: మున్సిపాలిటీ పరిధిలోని కుశస్థలి నదిలో విచ్చలవిడిగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా అరికట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సోమవారం సీపీఐ నాయకుడు వేలన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. నియోజకవర్గ కార్యదర్శి.కోదండయ్య, బాషా, దాముర్రెడ్డి, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

27న భక్త కనకదాసు జయంతి వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈనెల 27న శ్రీ భక్త కనకదాసు 535వ జయంతి వేడుకలను తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోటలో గల కేఎన్‌ఆర్ కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ కురుబ కురుమ కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా నుండే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కురుబ, కురుమ, కురువ సంఘ నాయకులు హాజరవుతారన్నారు. అదే రోజు సంఘం ఏర్పాటు చేసి ఆరు సంవత్సరాలు పూర్తి అయ్యి ఏడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆత్మీయ సమావేశం కూడా జరుపుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షకుపైగా జనాభా కలిగిన తమను గుర్తించి రాజకీయంగా ప్రాధాన్యమిచ్చి నామినేటెడ్ పదవులను కేటాయించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే ఉన్నారు.సంఘం నాయకులు విశ్రాంత మాజీ డిఎస్పి నంజుండప్ప, మంగిరి రెడ్డెప్ప, గుండ్లూరు శ్రీనివాసులు, నరసింహులు, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

రొంపిచెర్ల వాసికి జాతీయస్థాయి పురస్కారం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: తెలంగాణ రాష్ట్రంలోని తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు పదో వార్షికోత్సవ సందర్భంగా పలు సామాజిక సేవా రంగాల్లో సేవలు అందించిన వారికి జాతీయ పురస్కారంతో సత్కరించారు. ఈక్రమంలోనే రొంపిచెర్లకు చెందిన డాక్టర్ సుబ్రహ్మణ్యానికి గ్రేటర్ వరంగల్ శాసనసభ సభ్యులు వినయ్ భాస్కర్ , జెడ్పీ ఛైర్మన్ సుధీర్‌బాబు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత ఆచార్య డాక్టర్ శాంతికష్ణ ఆచార్య చేతుల మీదుగా జాతీయ పురస్కారం అందుకున్నారు. గత 22 సంవత్సరాలుగా నిష్పక్షపాతంగా ఆదరణ లేని పిల్లలు, స్త్రీల హక్కులు, అభ్యున్నతి కోసం సామాజిక సేవలు అందించినందుకు పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు.

జయహో గోడపత్రికల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు నాయకులతో కలిసి వైకాపా జయహో బీసీ మహాసభకు సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎంపిక కావడంతో ఆయన అభినందనలు తెలిపారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి తమకు ఎలాంటి విబేధాలు లేవన్నారు. విజయవాడలో ఏడో తేదీన వైకాపా జయహో బీసీ మహాసభకు నియోజకవర్గం నుంచి 9 బస్సులు ఏర్పాటు చేశామని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బత్తిని విజయకుమార్, బోమిడి శ్రీనివాసులు, యారం మంజుల, అజీజ్ ఖాన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కేవీబీపురం: మండల కేంద్రంలో సోమ వారం వ్యవసాయ కార్మిక సంఘాల పోస్టర్లను వ్యవసాయ మండల కార్యదర్శి కన్నెమ్మ, సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈనెల 8, 9, 10 తేదీల్లో జరిగే 29వ రాష్ట్ర మహాసభలకు మండలంలోని వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గ్రంధాల పోలయ్య, ఎస్.కె నాగూరయ్య, తులసమ్మ, కన్నెమ్మ, గురవయ్య పాల్గొన్నారు.

బిఎన్‌కండ్రిగ: నీర్పాకోట గ్రామానికి చెందిన సుందరయ్య గిరిజన కాలనీలో 29వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నలుగురు రమణయ్య, కార్యదర్శి దూడల సుబ్బయ్య ,కేవీపీఎస్ కార్యదర్శి నీరుపాకు సిసింద్రీ, రైతు సంఘ నాయకులు ఏసుదాసు, సింహాద్రి, వెంకటమ్మ, పోలయ్య, హరికష్ణ, నాగభూషణమ్మ, కర్రోడు పాల్గొన్నారు.